# 2nd India-Australia-Japan- USA Ministerial Meeting

October 06, 2020

## భారత్-ఆస్ట్రేలియా-జపాన్-యూఎస్ఏ మంత్రుల 2వ సమావేశం

అక్టోబర్ 06, 2020

టోక్యోలో 6 అక్టోబర్ 2020న జరిగిన భారత్-ఆస్ట్రేలియా-జపాన్-యూఎస్ఏ మంత్రుల 2వ సమావేశంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ పాల్గొన్నారు. విదేశాంగ మంత్రులు 2019లో జరిపిన చర్చలను అనుసరించారు అలాగే కోవిడ్ అనంతరం అంతర్జాతీయ పరిస్థితులపై చర్చించారు. మహమ్మారి కారణంగా ఆర్థికపరమైన ఇబ్బందులు సహా తలెత్తిన సవాళ్లను ఎదుర్కొనేందుకు సమన్వయంతో కూడిన చర్యలు; కోవిడ్-19పై పోరుకు అత్యుత్తమ విధానాలను పంచుకోవాల్సిన అవసరం; సప్లై చైన్లను మునుపటి స్థాయికి పెంచుకోవడం; అలాగే చౌక వ్యాక్సిన్లు, ఔషధాలు మరియు వైద్య పరికరాల లభ్యతను పెంచాలని వారు పిలుపునిచ్చారు.

పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ అంశాలు, అలాగే అనుసంధానత, మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం; మారిటైమ్ రక్షణ మరియు భద్రత; ఆరోగ్య భద్రత, అలాగే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి సంబంధించిన అంశాలపై విదేశాంగ మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. స్వేచ్ఛ, బహిరంగ మరియు సమ్మిళిత ఇండో-పసిఫిక్‌ను కొనసాగించడానికి తమ సమిష్టి విజన్‌ను మరోసారి గుర్తుచేశారు. ఆసియాన్ కేంద్రీకరణకు వారు తమ మద్దతును పునరుద్ఘాటించారు అలాగే ఇండో-పసిఫిక్ కోసం ఉమ్మడి విజన్‌ను సాకారం చేసే దిశగా తమ సంసిద్ధతను ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సంప్రదింపుల విలువను వారు కొనియాడారు, తరచూ వీటిని నిర్వహించేందుకు అంగీకరించారు.

యూఎస్ఏ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ మైఖేల్ పాంపియోతో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. ఆస్ట్రేలియా విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ Ms. మరైజ్ పేన్ మరియు
జపాన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ తొమిత్సు మోటేగిలతో సమావేశం కానున్నారు. ప్రస్తుత ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించుకోవడానికి అలాగే ప్రాంతీయ, ప్రపంచస్థాయి మరియు ఇతర పరస్పర ప్రయోజనం కలిగిన

అంశాలను చర్చించడానికి ఈ సమావేశాలు ఆయా మంత్రులకు ఒక మంచి అవకాశం అందించాయి.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 06, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.